Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 179 మంగళవారం 21-05-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఇకలేరు..

## ధ్రువీకరించిన అధికారిక మీడియా

- హెలికాప్టర్ కూలిన ప్రదేశానికి చేరుకున్న రెస్క్యూ టీమ్
- ముక్కలైన హెలికాప్టర్ ఫొటోలు మీడియాకు విడుదల
- ఒక్కరూ ప్రాణాలతో లేరని వెల్లడించిన అధికారులు



2లో

## ఆప్‌కు రూ. 7 కోట్లకు పైగా విదేశీ నిధులు

**- ఎఫ్‌సిఆర్ఎ దర్యాప్తు కోరుతూ కేంద్ర హెూమ్ శాఖకు లేఖ**





**న్యూఢిల్లీ :** ఢిల్లీ, పంజాబ్‌లను పాలిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎఫ్‌సిఆర్ఎకు విరుద్ధంగా రూ. 7 కోట్లకు పైగా విదేశీ నిధులు అందుకుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కేంద్ర హెూమ్ మంత్రిత్వశాఖ (ఎంహెచ్ఎ)కు లేఖ రాసినట్లు అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. పంజాబ్ మాజీ ఆప్‌ఎంఎల్ఎల సుఖ్‌పాల్ సింగ్ ఖైరాపైన, మరికొందరిపైన డ్రగ్స్‌తో ముడిపడిన మనీ లాండరింగ్ దర్యాప్తు సమయంలో తాను కొన్ని డాక్యుమెంట్లు, ఇమెయిల్స్ స్వాధీనం చేసుకున్న తరువాత ఫెడరల్ దర్యాప్తు సంస్థ ఇడి ఎంహెచ్ఎకు ఆ లేఖ పంపింది.ఇడి ఈ దర్యాప్తును 2021లో ప్రారంభించింది. అదే సంవత్సరం ఖైరాను ఇడి అరెస్టు చేసింది. ఖైరా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో ఉన్నారు. ఆప్ ఉల్లంఘనలను వివరిస్తూ, విదేశీ నిధుల క్రమబద్ధీకరణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ), ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్‌పిఎ)లకు అవి విరుద్ధమైనవిగా పేర్కొంటూ ఇడి కేంద్ర హెూమ్ మంత్రిత్వశాఖకు ఒక సమగ్ర సమాచార పత్రాన్ని పంపినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఈ కేసులో తాజా వివరాలు కొన్నిటిని ఎంహెచ్ఎతో ఇడి ఇటీవల పంచుకున్నట్లు తెలుస్తోంది.ఆప్ ఇప్పటి వరకు దాదాపు రూ. 7.08 కోట్ల మేరకు విదేశీ విరాళాలు స్వీకరించిందని, కొన్ని ఇతర వివరాలతో పాటు విదేశీ దాతల పేర్లు, జాతీయతలను ఆ పార్టీవారు 'తప్పుగా వెల్లడించారు, వక్రీకరించారు' అని ఇడి కనుగొన్నదని ఆ వర్గాలు తెలిపాయి.



## ఛత్తీస్‌గఢ్‌లో రోడ్డు ప్రమాదం: 17 మంది మృతి

**రాయ్ పూర్:** ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కవార్ధా ప్రాంతంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బహపనీ ప్రాంతంలో ప్రయాణికులతో వెళుతున్న వ్యాన్ బోల్తా పడడంతో 17 మంది దుర్మరణం చెందగా ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు, ఆరోగ్య సిబ్బంది అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బైగా తెగకు చెందిన వ్యక్తులు బీడీ ఆకుల సేకరించడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ 20 అడుగుల లోతులో పడిపోవడంతోనే మృతుల సంఖ్య పెరిగిందని సమాచారం.

# దేశ వ్యాప్తంగా 5వ దశ పోలింగ్..

# ఓటింగ్‌లో పాల్గొన్న సినీ, రాజకీయ ప్రముఖులు..

- ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు..
- 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్
- ఉదయం నుంచే ఓటర్లు బారులు
- పోలింగ్ కేంద్రాల్లో సందడి
- బరిలో నిలిచిన పలువురు ప్రముఖులు
- రాహుల్ గాంధీ, స్మృతి ఇరానీ, రాజ్‌నాథ్,
- ఓమర్ అబ్దుల్లా, పీయూష్ గోయల్
- ఓటు హక్కు వినియోగించుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు



**ఢిల్లీ:** లోక్ సభకు మొత్తం ఏడు దశలలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే నాలుగు దశల పోలింగ్ పూర్తి అయ్యింది. తాజాగా అయిదో దశ పోలింగ్ నేడు ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం ఆరు గంటలకు ముగిసింది.. అధికారులు అందించిన సమాచారం ప్రకారం సుమారు 62 శాతం ఓటింగ్ నమోదైంది.. పూర్తి ఓటింగ్ వివరాలను నేటి రాత్రికి తెలియజేస్తామని ఎన్నికల సంఘం పకటించింది. . కాగా మొత్తం ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ నేడు ముగిసింది. జమ్ము కశ్మీర్, లడఖ్‌తో పాటు ఉత్తర్ ప్రదేశ్‌లో 14 స్థానాలు, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్‌లో 07, ఒడిశాలో 05, బీహార్‌లో 05, జారండ్‌లో 03 ఎంపీ స్థానాలు అయిదో దశ పోలింగ్‌లో ఉన్నాయి. మొత్తం 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ప్రజలు ఈవిఎంలలో నిక్షిప్తం చేశారు..లోక్‌సభ ఎన్నికల బరిలో వామాహేమీలు ఉండడం రాజకీయప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ కంచుకోట రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ, అమేధి నుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, రాజధాని లఖ్‌నవూ నుంచి మూడోసారి బరిలోకి దిగుతున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, శరణ్ (బిహార్)లో బీజేపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ, హాజీపూర్‌లో రాంవిలాస్ పాసవాన్ కుమారుడు చిరాగ్ పాసవాన్ వంటివారు ఈ దశలో పోటీపడుతున్న ప్రముఖుల జాబితాలో ఉన్నారు.49 స్థానాల్లో ఎన్డీయే, ఇండియా కూటమికి మధ్య పోటీ హెూరాహెూరీ సాగుతుండడంతో ఐదో దశ బీజేపీకి కీలకంగా మారింది. ముఖ్యంగా మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 39 స్థానాలు బీజేపీకి అగ్నిపరీక్షగా మారాయి. కీలక నియోజకవర్గాల వారీగా చూస్తే.. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ గత ఎన్నికల్లో పోటీ చేసిన రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి ఈసారి ఆమె తనయుడు రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు.రాహుల్ గతంలో పోటీ చేసిన అమేధి నుంచి గాంధీ కుటుంబ విధేయుడు కేఎల్ శర్మ.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఢీకొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ-కాంగ్రెస్ కూటమి రాజకీయంగా

మిగతా 2లో

## చివరి రోజుల్లో నా తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు: ప్రధాని మోదీ

- 'మోదీ బ్రాండ్' మీద స్పందించిన ప్రధానమంత్రి
- బ్రాండ్ అంటే ఏమిటి? అది ఎలా పని చేస్తుంది? తనకు తెలియదని వ్యాఖ్య



**ఢిల్లీ:** 100 ఏళ్లకు పైగా జీవించిన తన తల్లి చివరి రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తన తల్లి సాధారణ జీవితం గడిపిందన్నారు. 'మోదీ బ్రాండ్' మీద ఆయన పైవిధంగా స్పందించారు. సోమవారం ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... అసలు బ్రాండ్ అంటే ఏమిటో... అది ఎలా పని చేస్తుందో తనకైతే తెలియదన్నారు. ప్రజలు మాత్రం తన జీవితాన్ని, పని తీరును చూస్తున్నారని తెలిపారు.తాను 13 సంవత్సరాలు గుజరాత్ సీఎంగా ఉన్నానని... పదేళ్ళుగా ప్రధానిగా ఉంటున్నానని పేర్కొన్నారు. కానీ తన తల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారన్నారు. అలాంటప్పుడు దేశానికి బ్రాండ్ అవసరం లేదన్నారు. తన జీవితం కొంతవరకు భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చునన్నారు.సీఎంగా ఉన్నప్పుడే తనకు 250కి పైగా దుస్తులు ఉన్నాయని మాజీ సీఎం అమర్ సింహ చౌధరి ఆరోపించారని గుర్తు చేసుకున్నారు. తనపై చేసిన ఆ ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అయినప్పటికీ, రూ.250 కోట్లు దోచుకునే సీఎం కావాలా? 250 జతల దుస్తులు ఉన్న ముఖ్యమంత్రి కావాలా? అని తాను ప్రజల ముందుకు వెళ్లానని తెలిపారు. అలాంటి సమయంలో ప్రజలు తనకే ఓటు వేశారన్నారు.

## మద్యం పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

- రిమాండ్‌ను జూన్ 3 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు
- జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు
- రెండు నెలలుగా తీహార్ జైల్లో కవిత



**ఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం పొడిగించింది. కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం పాలసీ కేసులో కవితను రెండు నెలల క్రితం ఈడీ అరెస్ట్ చేసింది. రెండు నెలలుగా ఆమె తీహార్ జైల్లో ఉంటున్నారు. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను సీబీఐ ప్రత్యేక కోర్టు పలుమార్లు పొడిగించింది.

## మోదీ మరోసారి ప్రధాని అయితే రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేస్తున్నారు: అమిత్ షా

- పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంత వరకు రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరన్న అమిత్ షా
- ఎన్నికల తర్వాత బైనాక్యులర్‌తో వెతికినా కాంగ్రెస్ కనిపించదని ఎద్దేవా
- బుజ్జగింపు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ఆర్టికల్ 370ని రద్దు చేయలేదని విమర్శ



**ఢిల్లీ:** లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని అయితే రిజర్వేషన్లను తొలగిస్తారని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హర్యానాలోని ఝుజర్‌లో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ... పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంతవరకూ రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరన్నారు.ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఎన్నికల అనంతరం బైనాక్యులర్స్‌తో వెతికినా కాంగ్రెస్ కనిపించదని ఎద్దేవా చేశారు. కాషాయ పార్టీ రాజ్యాంగాన్ని మార్చివేస్తుందని, రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ దుష్ప్రచారం సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుజ్జగింపు రాజకీయాల కోసమే ఆర్టికల్ 370ని రద్దు చేయలేదుకాంగ్రెస్ పార్టీ ఆరు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ బుజ్జగింపు రాజకీయాల కోసమే ఆర్టికల్ 370ని రద్దు చేయలేదని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం పెరిగినా కాంగ్రెస్ ఆర్టికల్‌ను రద్దు చేయలేదన్నారు. పీవోకే కచ్చితంగా మనదేనని.. దానిని వెనక్కి తీసుకుంటామని పునరుద్ఘాటించారు. మైనార్టీ ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ వంటి అగ్రనేతలు అయోధ్య బాలరాముడి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనలేదన్నారు. 'మీరంతా 2019లో నరేంద్ర మోదీని రెండోసారి ప్రధానిగా చేశారు. దీంతో ఆగస్టు 5, 2019న, మోదీ ఆర్టికల్ 370ని రద్దు చేశారు. ఇప్పుడు మన త్రివర్ణ పతాకం కశ్మీర్‌లో సగర్వంగా రెపరెపలాడుతోందని వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం

- దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన కేబినెట్ భేటీలో కీలక అంశాలపై చర్చ
- ధాన్యం కొనుగోలు బాధ్యతను కలెక్టర్లకు అప్పగిస్తూ నిర్ణయం
- సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం

**హైదరాబాద్:** జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది. సోమవారం మధ్యాహ్నం ఈసీ షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన అనంతరం సచివాలయంలో కేబినెట్ భేటీ జరిగింది. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై చర్చించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.ధాన్యం కొనుగోళ్లపై కూడా కేబినెట్లో చర్చించారు. ఈ బాధ్యత పూర్తిగా ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.



రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చివరి గింజ వరకు కొనాలని ఆదేశాలు జారీ చేసింది. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేసింది.కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు మూడు రోజులుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లపై దాడులు జరుగుతున్నాయి. ఈ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్‌లోని భారత రాయబారితో మాట్లాడారు.అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని... అందరూ క్షేమంగానే ఉన్నారని రాయబారి వెల్లడించారు.

# దేశ వ్యాప్తంగా 5వ దశ పోలింగ్..
# ఓటింగ్‌లో పాల్గొన్న సినీ, రాజకీయ ప్రముఖులు..

బలం పుంజుకున్న రీత్యా ఈ రెండు నియోజకవర్గాల్లోనే కాక ఎన్నికలు జరుగుతున్న 14 నియోజకవర్గాల్లో హోరాహోరీ పోరు జరిగే అవకాశాలున్నాయి.లక్నోలో కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్మహిళా అథ్లెట్‌లపై లైంగిక అత్యాచారాలకు పాల్పడ్డట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత కుస్తీ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఈసారి కైసర్‌గంజ్ నుంచి బీజేపీ టికెట్ ఇవ్వకుండా ఆయన కుమారుడిని రంగంలోకి దించింది. అయోధ్య రామమందిరం కొలువై ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ నేత లల్లూ సింగ్, ఎస్పీ నేత అవధేశ్ ప్రసాద్ మధ్య పోటీ బలంగా ఉన్నట్టు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. లఖ్‌నవూలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఎస్పీ నేత రవిదాస్ మెర్హోత్రా మధ్య ప్రధానంగా పోటీ ఉంది.%అయిదో దశలో బీజేపీకి అత్యంత కీలకమైన మహారాష్ట్రలో 14 స్థానాలకు కమలనాథులకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతంలోనే కనీసం ఏడు స్థానాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. రెండుగా చీలిపోయిన శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలలో ఎవరిది నిజమైన పార్టీగా ప్రజలు గుర్తిస్తారో ఈ ఎన్నికలలో తేలనుంది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో సహా పలువురు బీజేపీ నేతలు ఈ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి తమ భవితవ్యం తేల్చుకోనున్నారు.కాగా, ఈ దశలో బిహార్‌లో 5 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణీ ఆచార్య.. బీజేపీ దిగ్గజం రాజీవ్ ప్రతాప్ రూడీకి గట్టి పోటీ ఇస్తున్నారు. లోక్‌జనశక్తి నేత చిరాగ్ పాసవాన్ హాజీపూర్‌లో ఎన్డీయే తరఫున పోటీ చేస్తుండగా.. ఆయన ప్రత్యర్థిగా లాలూ కుడిభుజం శివ చంద్రరామ్ బరిలో ఉన్నారు.

లాగే.. జారండ్ హజారీబాగ్, కొడెర్మా, ఛత్రా సీట్లను గత ఎన్నికల్లో బీజేపీ గెలుచుకుంది. హజారీబాగ్‌లో కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా గత ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించినప్పటికీ ఈసారి బీజేపీ ఆయనకు టికెట్ కేటాయించలేదు. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఉప ఎన్నికలు జరుగుతున్న గాండే అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ సీఎం హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ జేఎంఎం నుంచి పోటీ చేస్తుండగా ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ దిలీప్ వర్మ అనే స్థానికుడిని రంగంలోకి దింపింది.పశ్చిమబెంగాల్‌లో అత్యంత కీలకమైన హూగ్లీ, హౌరా, ఆరాంబాగ్, సేరంపూర్, బంగాన్‌లో తృణమూల్ కాంగ్రెస్– బీజేపీ మధ్య హోరాహోరీ పోరు జరగనుంది. ఆ రాష్ట్రంలో 57.19 శాతం పైగా పోలింగ్‌బూత్‌లను సున్నితమైనవిగా ఈసీ గుర్తించడంతో అక్కడ భారీగా కేంద్ర బలగాలను దించారు. ఇటు ఒడిసాలో ఐదో దశలో పోలింగ్‌జరిగే 5 స్థానాలనూ బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ఈ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న నేతల్లో 13 మంది కోట్లకు పడగెత్తినవారేనని ఏడీఆర్ తన నివేదికలో పేర్కొంది.ఇక జమ్ముకశ్మీర్‌లో బారాముల్లా నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ తరఫున మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా బరిలో ఉన్నారు.

ముంబైలోని ఏడు లోక్ సభ స్థానాలకు ఇవాళ పోలింగ్ కొనసాగుతుంది. తొలి గంటలోనే సినీ సెలబ్రిటీస్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. షారూక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్, అక్షయ్ కుమార్ , రాజకుమార్ రావు, మనోజ్ బాజ్‌పాయ్, ధర్మేంద్ర, హేమమాలిని , జాన్వీ కపూర్, శ్రీయా శరణ్. కరీనాకపూర్, రణవీర్ సింగ్, సైఫ్ అలీఖాన్,దీపికా పడుకోనే,సచిన్ టెండుల్కర్ తదితరులు ఓటు వేసిన వారిలో ఉన్నారు. ఇక బిఎస్పీ అధినేత్రి మాయావతి, కేంద్రమంత్రులు రాజనాథ్ సింగ్, ప్రఫుల్ పటేల్ . ఒమర్ అబ్దుల్లా తదితరులు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు..దేశ వ్యాప్తంగా 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతోంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 49 నియోజకవర్గాలకు మే 20న పోలింగ్ నిర్వహిస్తున్నారు ఎన్నికల అధికారులు. ఈ నేపథ్యంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ అమేథీ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమేథీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "ఈరోజు తన గ్రామం గౌరీగంజ్‌లో వికసిత్ భారత్ సంకల్పంతో తన ఓటు వేయడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి.. దేశ భవిష్యత్తుకు బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఉత్తరప్రదేశ్ లో కూడా పలు స్థానాలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మాజీ సిఎం, బిఎస్పి అధినేత్రి మాయావతి లక్నోలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేశారు. అనంతరం సిరా వేలును చూపి అందరినీ ఓటు వేయమని సందేశం ఇచ్చారు. ముంబై నార్త్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పీయూష్ గోయల్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన తన ఓటు హక్కును వినియోగించుకుని ముంబై ప్రజలు దేశానికి మంచి భవిష్యత్తు కోసం ఓటు వేస్తున్నారని తెలిపారు. ఉత్తరప్రదేశ్లో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడి ఓటు వేశారు.లోక్‌సభ ఎన్నికల్లో ఐదవ దశ పోలింగ్ సందర్భంగా నటి సన్యా మల్హోత్రా ముంబైలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈమెతో పాటు పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కూడా ముంబైలో ఓటు వేశారు. అలాగే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కూడా తన ఓటు హక్కును ముంబై నగరంలో వినియోగించుకున్నారు. పౌరసత్వం వచ్చిన తరువాత తాను వేసిన తొలిఓటుగా పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత సిరా వేసిన వేలిని కూడా చూపించారు.

# చెలరేగిన ఎన్నికల హింస.. 14 మంది మృతి




**మెక్సికో:** మెక్సికోలోని దక్షిణ రాష్ట్రమైన చియాపాస్‌లో ఇటీవలి రోజుల్లో రాజకీయ అభ్యర్థులపై జరిగిన దాడుల్లో 14 మంది మృతి చెందారు. మాపస్టేపెక్ నగరంలో మున్సిపల్ కార్యాలయానికి పోటీ చేస్తున్న నికోలస్ నోరీగా కారు డ్రైవింగ్‌ను లక్ష్యంగా చేసుకుని ఆదివారం తాజా దాడి జరిగింది. నోరిగా దాడిని ధృవీకరించారు.%ఈ దాడిలో అతను గాయపడ్డాడు. ఈ దాడిలో కనీసం ఐదుగురు వ్యక్తులు మరణించారు. చియాపాస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం కూడా ఐదుగురి దాడిని ధృవీకరించింది. స్థానిక మీడియా పంచుకున్న చిత్రాలు ఎర్రటి ట్రక్కు, ట్రంక్ బుల్లెట్లతో, రక్తంతో నేలపై పడి ఉన్న వ్యక్తులను చూపించాయి. మెక్సికో రెండు ప్రధాన కార్టెల్స్ పొరుగున ఉన్న గ్వాటెమాలా, మాదకద్రవ్యాల రవాణా మార్గాలతో సరిహద్దు నియంత్రణ కోసం పోరాడుతున్నందున చియాపాస్ ఇటీవల రక్తపాతానికి దిగారు. జూన్ 2 ఎన్నికలకు ముందు మెక్సికోలో హింస పెరిగింది. సాయుధ సమూహాలు ప్రాంతీయ అధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, అభ్యర్థులను తొలగించడం, పౌరులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

**134 మంది మృతి**

ఈ సంవత్సరం రాజకీయంగా ప్రేరేపించబడిన దాడుల్లో కనీసం 134 మంది మరణించారు. వీరిలో 24 మంది రాజకీయ అభ్యర్థులు. గురువారం, గ్వాటెమాలన్ సరిహద్దు నుండి 80 మైళ్ల (125 కిలోమీటర్లు) దూరంలో ఉన్న ఒక చిన్న పట్టణంలో ఒక ముష్కరుడు ఒక ర్యాలీపై కాల్పులు జరిపాడు. ఒక యువతి, మేయర్ అభ్యర్థి లూసెరో లోపెజ్ మజాతో సహా ఆరుగురు వ్యక్తులు మరణించారు. మరో ఇద్దరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. చికోముసెలో సమీపంలో మే 13న జరిగిన కాల్పుల్లో 11 మంది పౌరులు మరణించారు. ఏప్రిల్‌లో మొరెనా అధ్యక్ష అభ్యర్థి క్లాడియా షీన్‌బామ్‌ను గ్వాటెమాలన్ సరిహద్దు సందర్శనలో ముసుగులు ధరించిన వ్యక్తులు అడ్డుకున్న ప్రాంతం ఇదే.

# ఎయిర్ పోర్ట్‌లో పట్టుబడిన నలుగురు ఉగ్రవాదులు..
# దేశంలోని అన్ని ఎయిర్ పోర్ట్‌లలో హై అలర్ట్..




**ఢిల్లీ:** దేశంలో నలుగురు ఐసిస్ ఉగ్రవాదులు పట్టుబడ్డారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు అక్కడి పోలీసులు. వారిని గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు పట్టుకుని ప్రశ్నించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐసిస్ ఉగ్రవాదులుగా గుర్తించిన ఈ ప్రత్యేక పోలీసుల బృందం ముందు వారిని అరెస్టు చేసింది. వీరంతా శ్రీలంకకు చెందిన వారిగా తెలిపింది. వీరిని ఇంటెన్సివ్ క్వెశ్చనింగ్ కోసం గుజరాత్ ఏటీఎస్ అధికారులు ప్రత్యేకమైన ప్రాంతానికి తీసుకెళ్లారు.

అహ్మదాబాద్ విమానాశ్రయం చేరుకున్న వీరి కదిలికలపట్ల అనుమానం వచ్చి ప్రశ్నించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఉగ్రవాదులు శ్రీలంక నుంచి చెన్నై మీదుగా అహ్మదాబాద్ చేరుకున్నట్లు ప్రథామికంగా నిర్ధారించారు ఎయిర్ పోర్టు అధారిటీ అధికారులు. కొందరి నివేదికల ప్రకారం ఈ పట్టుబడిన ఐసిస్ ఉగ్రవాదులు పాకిస్థాన్ హ్యాండ్లర్లతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదుల కదలికలతో దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతను పెంచారు. క్వాలిఫయర్ మ్యాచ్ కోసం మూడు ఐపిఎల్ క్రికెట్ టీంలు అహ్మదాబాద్ విమానాశ్రయానికి రాకముందే ఈ అరెస్టులు జరగడంతో క్రికెట్ అభిమానులతో పాటు చాలా మందిలో ఆందోళన నెలకొంది.

# బత్తిని ఫ్యామిలీ చేప ప్రసాదం పంపిణీ.. ఎప్పుడు..? ఎక్కడ అంటే..?




**హైదరాబాద్:** ఈ సంవత్సరం మృగశిర కార్తీ జూన్ 8 శనివారం ఉదయం 11 గంటకు ప్రవేశిస్తుందనీ ఆ రోజునే చేప ప్రసాదం పంపిణి చేస్తామని బత్తిని గౌడ్స్ కుటుంబ సభ్యులు తెలియచేశారు. చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కీర్తి శేషులు బత్తిని హరినాథ్ గౌడ్ తనయుడు అమర్నాథ్ గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు, శివ శంకర్ గౌడ్ ,గౌరీ శంకర గౌడ్, శివ శేఖర్ గౌడ్, సంతోష గౌడ్, మౌళి గౌడ్, రోషన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ.. దాదాపు రెండు శతాబ్దాలుగా మా కుటుంబం ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గ వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు మృగశిరా కార్తీ ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా రోగి నోట్లో వేస్తామని, అది వ్యాధి తీవ్రత ను బట్టి రోగి నాలుగు నుండి ఐదు సంవత్సరాలు తీసుకుంటే పూర్తిగా నయం అవుతోందని అన్నారు.ఈ సేవ మా కుటుంబ పెద్దలకు నూట తొంభై సంవత్సరాల క్రితం ఓ మునీశ్వరుడు బోధించారని. అప్పటినుండి నిస్వార్థంగా ఉచితంగా లక్షలాదిమంది శ్వాస సంబంధిత రోగులకు తరతరాలుగా ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ గత ప్రభుత్వాలన్నీ పూర్తి సహకారాన్ని అందిస్తూ అన్ని ప్రభుత్వ శాఖలు బాధ్యతగా ఏర్పాట్లు చేస్తూ వస్తున్నారని అమర్నాథ గౌడ్ అన్నారు.ఈ సంవత్సరం కూడా నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ మాన్య ముఖ్యమంత్రి, సంబధిత ఇతర మంత్రులను అనుమతికి ఏర్పాట్లను చేయవలసిందిగా కోరామన్నారు. ఈ చేప ప్రసాదం పంపిణీకి ఎప్పటిలాగనే ఆర్టీసీ, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, మునిసిపాలిటీ, పోలీసులతో పాటు మత్స్య శాఖా కావాల్సిన చేపల్ని సిద్ధం చేయాల్సిందిగా లిఖిత పూర్వకంగా కోరామన్నారు.దేశ, విదేశాల నుండి వచ్చే లక్షలాది మంది రోగులకు ఎవ్వరికీ అసౌకర్యం కలుగకుండా పంపిణి సజావుగా సాగడానికి అగ్రవాల్ సేవా దళ్ స్వచ్ఛంద సంస్థ రోగులకు భోజనం, కాఫీ, టీలు, టిఫిన్ మజ్జిగ, మంచినీరు అందిస్తున్నారు. అత్యవసర వైద్య సదుపాయంతో పాటు క్యూ లైన్‌లో ఉన్న రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వాటీర్లు సేవలందిస్తున్నారు.ముఖ్యంగా మాకు బద్రీ విశాలాల్ పన్నాలాల్ పిట్టి చైర్మన్ శరత్ పిట్టి ఈ చేప ప్రసాదం పంపిణి కోసం అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని, జూన్ 8 ఉదయం 11 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 11 గంటల వరకూ నాంపల్లి ఎగ్జిబిషన్స్ గ్రౌండ్‌లో నిర్వహించే చేప ప్రసాదాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అగ్రవాల్ సేవాదళ్ కన్వీనర్ అజిత గుప్తా, కైలాష్ కేడియా తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఇకలేరు..
# ధ్రువీకరించిన అధికారిక మీడియా

**ఇరాన్ :** హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ ప్రెసిడెంట్ ఇబ్రహీం రైసీ దుర్మరణం పాలయ్యారని ఆ దేశ అధికారిక మీడియా ధ్రువీకరించింది. ప్రమాద స్థలంలో ముక్కలైన హెలికాప్టర్ ను, అక్కడి పరిస్థితికి సంబంధించిన తాజా ఫొటోలు వీడియోలను రిలీజ్ చేసింది. ప్రమాదం నుంచి ఒక్కరూ ప్రాణాలతో బయటపడిన దాఖల్లాలేవని వివరించింది. అతికష్టమ్మీద సోమవారం ఉదయం ప్రమాద స్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందాలు.. అక్కడి పరిస్థితిని సుప్రీం లీడర్ అయతొల్లా అలి ఖమేనీకి చేరవేశాయి. ఈ ప్రమాదంలో ప్రెసిడెంట్ రైసీతో పాటు విదేశాంగ మంత్రి హుస్సేన్ అమిరాబ్దొల్లాహియన్ సహా మొత్తం తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యారని రెస్క్యూ టీమ్ పేర్కొంది.ఆదివారం సాయంత్రం ఇరాన్ అధ్యక్షుడు రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలిపోయింది. అజర్ బైజాన్ బార్డర్ లో ఓ డ్యామ్ ను ప్రారంభించి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భారీ వర్షం, పొగమంచు కారణంగా హెలికాప్టర్ క్రాష్ ల్యాండ్ అయినట్లు అధికారులు తెలిపారు. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలకు వర్షం అడ్డంకిగా మారింది. ఓవైపు వర్షం కురుస్తుండడంతో దట్టమైన అడవుల్లో గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. మానవరహిత విమానాల సాయంతో గాలింపు చేపట్టిన అధికారులు.. ప్రమాదస్థలిని గుర్తించి రెస్క్యూ బృందాలను అటువైపుగా పంపించారు. సోమవారం ఉదయం ప్రమాద స్థలానికి చేరుకున్న బృందాలకు విరిగి ముక్కలైన హెలికాప్టర్ కనిపించింది. అక్కడ ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడ్డ ఆనవాళ్లు లేవని రెస్క్యూ టీమ్ లీడర్ తెలిపారు.ఇరాన్–అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని పర్వత ప్రాతంలో ఆదివారం హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీని హత్య చేసి ఉంటారని పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్ బద్ధ శత్రువు ఇజ్రాయెల్ హస్తవ ఇందులో ఉండవచ్చని కొందరు అనుమానిస్తున్నారు. ఈ హత్యలో ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ ప్రమేయం ఉండేందుకు అవకాశం లేకపోలేదని ఉన్నా ఆశ్చర్య పోనక్కర్లేదని యూరోపియన్ పార్లమెంట్ మాజీ సభ్యుడు నిక్ గ్రిఫిన్ వ్యాఖ్యానించారు. గాజా/హిజ్బుల్లా/ఇరాన్/ఇజ్రాయెల్ ఉద్రిక్తతల వెనుక కారణాలు మొస్సాద్‌కు తెలుసునని ఆయన అన్నారు.ఇటీవలి సంవత్సరాలలో ఇరాన్, అజర్‌బైజాన్ మధ్య రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ఇరాన్ అధ్యక్షుడు రైసీ, అజర్‌బైజాన్ అధ్యక్షుడు కలసి ఖీజ్ ఖలాసీ హైడ్రోవిద్యుత్ డ్యాంను తమ సరిహద్దుల్లో ప్రారంభించారని, ఇది తమ రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక సహకారానికి, మైత్రీ బంధానికి చిహ్నంగా నిలుస్తుందని వారు కీర్తించారని గ్రిఫిన్ ఎక్స్ వేదికగా గుర్తు చేశారు. ఆ రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం వల్ల అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య ఉద్రిక్తతలు తగ్గుతాయని ఆయన విఏశ్లేషించారు. నాగర్నో–కరాబఖ్‌లో ఆర్మేనియా సేనలను అడ్డుకోవడానికి డ్రోన్లు, ఇతర ఆయుధాలు అమ్మి ఇజ్రాయెల్ భారీగా లాభాలు ఆర్జిస్తోందని, ఆర్మేనియన్లకు ఇరాన్ అండగా నిలబడిందని గ్రిఫిన్ వివరించారు.యుద్ధం కొనసాగడం వ్ల ఇజ్రాయెలీ ఆయుధాల పరిశ్రమకు లాభాలు లభిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. కాగా..ఇబ్రహిం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడాన్ని హత్యగా ఒక సోషల్ మీడియా యూజర్ అనుమానించాడు. దీని వెనుక ఇజ్రాయెల్ ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఇరాన్ క్షుణ్ణంగా దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు. ఇజ్రాయెల్, అమెరికా, సౌదీ అరేబియాతో ఇరాన్ పరోక్ష యుద్ధం వెనుక రైసీ ప్రధాన వ్యూహకర్తని మరో యూజర్ పేర్కొన్నాడు. అసమ్మతిని నిర్దాక్షిణ్యంగా అణచివేసిన రైసీ తనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని చిత్రహింసలు పెట్టి చంపివేశారని ఆయన ఆరోపించారు. రైసీకి అంతర్గతంగా శత్రువులు ఉండే అవకాశం ఉందని, వారే ఈ హత్యకు కుట్ర పన్ని ఉంటారని కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదిల ఉండగా ఇరనా అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో తమ ప్రమేయం లేదని ఇజ్రాయెల్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. అది తమ పని కాదని తన పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఆ అధికారి తెలిపారు. అయితే ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో రైసీ మరణం వెనుక ఇజ్రాయెల్ పాత్ర ఉండే అవకాశం లేకపోలేదన్న వాదనలు కూడా తెరపైకి వస్తున్నాయి. డామాస్కస్‌లోని ఇరాన్ సైనిక జనరల్ మొహమ్మద్ రేజా జహేదీని ఇజ్రాయెల్ హత్య చేసిన దరిమిలా గత నెలలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిపింది. గత కొన్ని సంవత్సరాలు ఇరాన్‌కు చెందిన సీనియర్ సైనికాధికారులు, అణు శాస్త్రవేత్తలను లక్షంగా చేసుకుని ఇజ్రాయెల్ అనేక దాడులు జరిపిన ఉదంతాలు ఉన్నాయి.

# 1977 నాటి జనతా ప్రభంజనం ఇప్పుడు
# "ఇండియా కూటమి"కి వీస్తోంది : దిగ్విజయ్



**పాట్నా :** 1977లో జనతాపార్టీని అధికారం లోకి తేడానికి ప్రభంజనం ఎలా వీచిందో ఇప్పుడు "ఇండియా కూటమి"కి ప్రజల నుంచి అలాంటి మద్దతు కనిపిస్తోందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ సోమవారం వెల్లడించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం సాదకత్ ఆశ్రమంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ తన ప్రసంగాల్లో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని, దీనిపై ఎన్నికల కమిషన్ తనకు తాను చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ఎన్నికల ప్రచారంలో దేశం లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించాను. నిన్న ఉత్తరప్రదేశ్‌లో తమ మిత్ర పక్షం నాయకుడు అఖిలేష్ యాదవ్ ర్యాలీల్లో పాల్గొన్నాను. భారీ జనసందోహాన్ని చూస్తుంటే ఇండియా బ్లాక్‌కు ప్రజల నుంచి భారీ మద్దతు ఉంటోందని తెలుస్తోంది. 1977 లో జనతా పార్టీకి ఏ స్థాయిలో ప్రజల మద్దతు లభించిందో ఇప్పుడు ఇండియా కూటమికి అదే స్థాయిలో మద్దతు కనిపిస్తోంది. " అని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ నిబంధనలను ప్రధాని మోడీ ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఎన్నికల కమిషన్ వైఫల్యంపై పక్షపాత వైఖరిపై ఈఅనేక సందేహాలు వస్తున్నాయని ధ్వజమెత్తారు. అలాగే ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ సమర్థతపై సందేహం కలుగుతోందన్నారు. అదే పనిగా మత విద్వేష ప్రసంగాలు చేస్తూ ఒక టివి ఇంటర్వ్యూలో తాను హిందూ ముస్లిం విభజన ఎన్నడూ సృష్టించలేదని ప్రధాని మోడీ బహిరంగంగా చెప్పారని, ఆ మరునాడే మళ్లీ మతవిభేదాల ప్రసంగాలు చేయడం ప్రారంభించారని దిగ్విజయ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ మతప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడానికి అనుకూలంగా ఉందని ప్రధాని మోడీ అబద్ధాలు చెబుతూ తనకు తాను అబద్ధాల ఫ్యాక్టరీగా నిరూపించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరంగా ఆ విధంగా రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదన్నారు.ాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పాకిస్థాన్ అణుశక్తి పట్ల నిర్లక్షం చేసిందని మోడీ ఆరోపించడాన్ని దిగ్విజయ్ తిరస్కరించారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఇంటర్నేషనల్ లీడర్షిప్ అవార్డు గ్రహీత వజినపల్లి శైలజ




**తొలి అక్షరం/తెలంగాణ ప్రతినిధి,మే20:**ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థగా గత 107 సంవత్సరాలుగా పేరుందిన లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా తెలంగాణ మల్టిపుల్ ప్రాంతంలో విస్తరించిన 8లయన్ జిల్లాల సౌజన్యం తో నిస్వార్థ సేవలు లయన్స్ సభ్యులు అందించడం హర్ష దాయకమని ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబు రావు తెలిపారు.శనివారం కరీంనగర్ లో జరిగిన మల్టిపుల్ కన్వెన్షన్ సమావేశం లో 2023-24 సంవత్సరానికి గాను చేసిన సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ కి ఇంటర్నేషనల్ లీడర్షిప్ మెడల్ నీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబు రావు అందించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు వజిన పల్లి శైలజ మాట్లాడుతూ..అవార్డు రావడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు.ఇందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్ వెంకటేశ్వరరావు,పిడిజి తమ్మెర లక్ష్మీనరసింహారావు,గాట్ మెంబర్స్,రీజియన్ చైర్పర్సన్ డాక్టర్ వి శారద,జోన్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్ నాగవాణి లకు అభినందనలు తెలిపారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం రూ.47.50 లక్షలు



**తొలి అక్షరం/పాపన్నపేట,మే20:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదురమ్మ ఆలయం సోమవారం గోకుల్ షెడ్ లో ఆలయ హుండీ లెక్కింపును చేపట్టారు.గడిచిన 70 రోజులకు గాను రూ.47.50 లక్షల ఆదాయం దేవస్థానానికి సమాకూరినట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి,చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్ తెలిపారు.ఇందులో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్,పరిశీలకులు రంగారావు,ధర్మకర్తలు వెంకటేశం,చక్రపాణి,మోహన్ రావు,మనోహర్, శ్రీరాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు సునితా రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఇది ముమ్మాటికీ హత్య

### -పోలీసు ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలి

### -సిపిని కలిసిన కుమార్ కుటుంబ సభ్యులు



**తొలి అక్షరం/చెన్నారావుపేట,మే20:** నెక్కొండ మండల కేంద్రంలోని ఓ బిర్యాని పాయింట్ లోని రోజువారి కూలిగా పనిచేస్తున్న దాసరి కుమార్ (34) లింగగిరి గ్రామం చెన్నారావుపేట మండలానికి చెందిన వ్యక్తి ఈనెల 5వ తారీఖు నా అనుమాన స్పందన స్థితిలో మృతి చెందారు.మృతి చెంది 15 రోజులు అవుతున్న గాని మృతి కి గల కారణాలను, పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా నిజ నిర్ధారణ కాలేదు.ఇది ముమ్మాటికి హత్య ,నిజ నిర్ధారణ చేసి పోలీసు వారు ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలని,కుటుంబ సభ్యులు, దాసరి వీరయ్య, దాసరి రాము,వరంగల్ కమిషనరేట్ కి ఫిర్యాదు చేశారు.

## నేడు పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ సన్నాక సమావేశం

### -మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆహ్వానం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే20:**నేడు ఖమ్మం రూరల్ పరిధిలో టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పై పాలేరు నియోజక వర్గ సన్నాహక సమావేశం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ పాలేరు నియోజక వర్గ సన్నాహక సమావేశం మంగళవారం ఉదయం 9.30 గంటలకు జరగనుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరవుతాన్నారు.కావున ఈ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు, మిత్రపక్ష నాయకులు,విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ తెలిపారు.

# ఏనుగుల రాకేష్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలి

## -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి



**తొలి అక్షరం/పర్వతగిరి,మే20:**గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి అన్నారు.

నల్గొండ,ఖమ్మం,వరంగల్ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికల సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ మంత్రివర్యులు ఆదేశాల మేరకు

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వర్ధన్నపేట జడ్పీటీసీ మార్గం బిక్షపతి,మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు హాజరయ్యారు.పర్వతగిరి మండలంలో 1742 గ్రాడ్యుయేట్ ఓటరులు ఉన్నారు.గ్రామాల వారిగా గ్రాడ్యుయేట్ ఓటరులను ఏకం చేసే విషయమై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.గ్రామాల వారిగా గ్రాడ్యుయేట్ ఓటరులను కలిసి బిఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో మోటాబోతుల మనోజ్ కుమార్, పర్వతగిరి సొసైటీ చైర్మన్,లునవత్ కమల-పంతులు ఎంపీపీ,చిన్నపాక శ్రీనివాస్ కల్లెడ మాజీ సర్పంచ్, మాడుగుల రాజు ఎంపీటీసీ,ఎర్రుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్,కరిమిళ్ల దుర్గారావు బిఆర్ఎస్ నాయకులు, గొనె సంపత్,ఆమడగాని రాజు యాదవ్,బానోత్ వెంకన్న,మాజీ సర్పంచులు,బుర్ర శ్యామ్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు,బోట్ల భాస్కర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ధర్నోజు దేవేంద్ర చారి,మాజీ ఉప సర్పంచ్ చింత నెక్కొండ,చింతల శ్రీనివాస్ కాంటెం యాకంతం, మాసాని వెంకట్,పిట్టల రాజు,మహమ్మద్ రఫీ,రాపాక రాజశేఖర్,హరీష్,బర్ల రాజశేఖర్,కందికట్ల ప్రవీణ్, రాపాక మధు,పిండి వెంకటేశ్వర్లు,బర్ల యాకయ్య, దౌలతనగర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు మండల నాయకులు మాజీ సర్పంచులు,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు పట్టంకట్టండి





### -యువతకుఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న

### -కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి

**తొలి అక్షరం/నర్సింహులపేట,మే20:**ప్రజా క్షేమం కోసం కృషిచేస్తూ ఉద్యమాల్లో పాల్గొని ప్రశ్నించే గొంతుకగా ప్రజల్లో నానుడిగా పేరొందిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి పట్టబద్రులకు పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరఫున మాట్లాడిన వ్యక్తి అని గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్నఅని అన్నారు.అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపించినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.నిశ్వర్థకు నిలువుటద్దం "తీన్మార్ మల్లన్న":మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి మాట్లాడుతూ...ప్రజల పక్షాన నిలబడి నిశ్వర్ధతకు నిలువుట్టదంగా తీన్మార్ మల్లన్న నిలిచడని అన్నారు.మానుకోట జిల్లా పట్ట బద్రుల ఉపఎన్నికల గ్రాడ్యుయేట్స్ తరఫున నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మనిషి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు.గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని నిలబడి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని ఎంతోమంది పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన స్వంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలబడిన వ్యక్తి ని మనం ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే పట్టభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని అన్నారు.అంతేగాక దేశం లేనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తనకు ఉన్నటువంటి 2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి తన పదవి మీద తానే రైట్ టూ రీ కాల్ ని పెట్టుకొని ఒక కొత్త రాజకీయ ఒరవడికి తెరలేపిన ఒక అవినీతి రహిత రాజకీయ ఉద్యమ కారుడు అయిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గేలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడమే కాకుండా వచ్చే భావితరాల రాజకీయాలకు బాట వేసే నాయకున్ని మనము గెలిపించుకున్నట్టు ఉంటుందన్నారు. నిస్వార్ధమైన వ్యక్తి డబ్బు పై ఎలాంటి వ్యామోహం లేని వాడిని గ్రాడ్యుయేట్స్ సోదరులు వారి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**తొలి అక్షరం/చెన్నారావుపేట,మే20:** మండల కేంద్రంలోని ముద్దుపురం గ్రామానికి చెందిన,కునుసోత్ సుజాత(28) ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలికి 10 సం, క్రితం కునుసోత్ సూర్య అనే వ్యక్తితో వివాహం జరిగింది.వారికి ఇద్దరు కూతుళ్లు జన్మించారు.సూర్య లారీ డ్రైవర్ గా వెళ్తూ కుటుంబాన్ని పోషించేవాడు,విరి ఇరువురు భార్య భర్తలకు ఆర్థిక పరంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి.వీటితో మనస్థాపం చెందిన సదరు సుజాత రాత్రి పురుగుల మందు తాగాగ నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తీసుకెళ్లారు.అక్కడ నుండి ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్తూ ఉండగా తాను మార్గ మధ్యలో మరణించారు.ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యప్తు,చేపడతామని ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## 11 కెవి విద్యుత్తు తీగలు తగిలి షాక్ కు గురైన బాలుడు

### -విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమా?



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే20:**అశ్వాపురం మండలం అమెర్ధ కాలనీకి చెందిన ఇరుగు నాగరాజు చిన్న కుమారుడు ఏడు సంవత్సరాల బాలుడు ఇంటి డాబా పైన ఆడుకుంటున్న సమయంలో 11 కెవి విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ శాఖకు గురైనాడు.బాలుడి తల్లిదండ్రులు హుటాహుటిన భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లి చికిత్స అందిస్తున్నారు.ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని,ఇళ్లపై కప్పుల అంచులను తాకుతూ విద్యుత్ సరఫరాను మార్చాలని గతంలో కుటుంబ సభ్యులు అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి మా ప్రాణాలను కాపాడాలని బాధితులు వేడుకుంటున్నారు.అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## పర్వతాల శివయ్యను దర్శించుకున్న ప్రముఖ క్రికెట్ రంజి ప్లేయర్ నాగేందర్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే20:**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లో నూతనంగా నిర్మించిన పర్వతాల శివాలయంలో ప్రముఖ క్రికెట్ రంజి ప్లేయర్ నాగేందర్,ఎంపీడీవో మాలోతు శంకర్, పర్వతగిరి సెక్రటరీ రఘు,ఎంపీటీసీ మాడుగుల రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన అరూరి రమేష్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే20:**వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, అన్నారం గ్రామానికి చెందిన బత్తిని వెంకటయ్య అదే గ్రామానికి చెందిన శోదమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని సోమవారం వారి ఇండ్లకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అరూరి రమేష్.

## మట్టిలో మాణిక్యం ప్రపంచ స్థాయి రికార్డును సృష్టించిన జె.దీప్తి



**తొలి అక్షరం/పర్వతగిరి,మే20:**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ ఊరు క్రీడా రత్నం జె.దీప్తి ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ నందు తన ప్రతిభాపాటవాలు తో పసిడి పంట పండించి జాతీయ పతాకాన్ని జాతీయ గీతాన్ని విశ్వవేదికపై ఆలపింపజేసి ఓరుగల్లు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింప జేసిన చారిత్రక నేపథ్యం సృష్టించడం జాతికే గర్వకారణం.ఈ శుభ సందర్భాన క్రీడా కుటుంబ పక్షాన హృదయపూర్వక శుభాభినందనలు శుభాశీస్సులు ధన్యజీవి దీప్తి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అభినందన చందనాలు ఆ క్రీడా జ్యోతిని సుశిక్షితురాలిన చేసిన శిక్షకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలుపిచుకోవాలి

### -బిజెపి పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే20:**వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో గల బీజేపీ కార్యాలయంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్దతుగా నిర్వహించిన మండలసమావేశంలో బిజెపి పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# వృక్షో రక్షతి రక్షిత:



మానవ మనుగడకు, సర్వజీవుల సుఖజీవనానికి వృక్ష సంపదను రక్షించాలని శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నారు. వృక్షాలను దేవతలుగా పూజించి, ఆదరించే దేశంలో వృక్ష సంపద రోజురోజుకూ తరిగిపోతోంది. 'క్షీరసాగర మథనం'లో 'కల్పవృక్షం' ఆవిర్భావం, 'రామాయణం'లో అడుగడుగునా చెట్ల వర్ణనలు, ప్రత్యేకతలను పురాణాల్లోనూ చెప్తారు. పర్ణశాల నిర్మాణవేళ లక్ష్మణునితో 'వృక్ష సంపద ఆవశ్యకతను' శ్రీరాముడు వివరించినట్లుగా రాస్తారు. 'కుమార సంభవం'లో చెట్ల రక్షణ కోసం పార్వతీదేవి పెద్దపులినే కాపలాగా కట్టి వేసిందని రాస్తాడు కాళిదాసు. 'భాగవతం'లోనూ వనాల వర్ణన మనసులను పరవశింపజేస్తుంది. నీడ, పూలు, ఫలరసాలు మాత్రమేకాక ప్రాణవాయువునూ నిరంతరం విడుదల చేస్తున్న చెట్లు జీవకోటికి గొప్ప మేలు చేస్తున్నాయి. వేలాది సంవత్సరాలు జీవిస్తూ, ఎంతోదూరం, నిరంతరం ఆక్సిజన్‌ను అందించే శక్తి ఈ మహావృక్షాలకు ఉంది. 'అవ్వకైనగాని గువ్వకైనను కాని/ తల్లి ఒడిగ చెట్టు తావునొసగు/ చెట్టు గుణములేదే? చెట్టంత మనిషికి' అంటాడో కవి. ప్రకృతి ఒడిలో పచ్చల హారం అని కొనియాడబడే ఈ మహా వృక్షాలు%ొ% మనిషి ఆశకు తమ ప్రాణాలను బలిపెడుతూ ఎండిన మోళ్ళవుతున్నాయి.

పూలకొమ్మలతో, లేరెమ్మలతో, కొమ్మల్లోని గిజిగాడి గూళ్ళతో, నిలువ నీడలేని నిర్భాగ్యుల చిన్నారుల ఊయలలూపుతూ– మనిషి పోయినా, తరం మారినా నిరంతరంగా నిలబడేవి చెట్లు. 'పచ్చ చెట్టును గూల్చ మనసెట్టులొప్పెనో/ కరకు గుండెల కర్కశ మూకలు/ దుడుకు గుండెల ముష్కర మూకలు/ చెలగి చెండాడి తునిమి ముక్కలు చేసి/ పదును రంపాల పరపరా కోసి/ కూల్చినారే నిన్ను కర్తవ్యమూఢులై' అంటూ చెట్టు వేదనను వర్ణిస్తారో కవయిత్రి. ఇప్పుడు గూడు లేదు%ొ% ఆ చెట్టూ లేదు. చెట్టు మనిషి అత్యాశకు బలైందని తెలియని వెర్రి పిచ్చుక రోజూ వచ్చి వెతుక్కుని నిరాశతో వెనక్కి తిరిగిపోతున్న దృశ్యం నిత్యం కనిపిస్తూనేవుంది. మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపూ లేకుండా కొల్లగొడుతున్నాడు. మనిషి దురాశ పర్యావరణ కాలుష్యానికి కారణమౌతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. కార్పొరేట్ల లాభార్జన కోసం అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. 'మానవుడు ముందుచూపు కోల్పోయాడు. భూమిని నాశనం చేస్తున్నాడు' అంటాడు ఆల్బర్ట్ ష్విట్జర్. తాజాగా 2018 నుంచి 2022 వరకు– ఈ మూడేళ్లలో దాదాపు 60లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది. దేశంలో సుమారుగా 56శాతం వ్యవసాయ భూములు, 22శాతం అడవులు వున్నాయి. 2010 నుంచి 2022 వరకు చెట్ల సంఖ్యలోని మార్పులను అంచనా వేయడానికి పరిశోధకులు రాపిడ్ఐ, ప్లానెట్ స్కోప్ రెండు రిపోజిటరీల నుండి ఉపగ్రహ చిత్రాలను కలిపి చూశారు. అనేక హాట్‌స్పాట్ ప్రాంతాల్లోని వ్యవసాయ భూమి చెట్లలో 50శాతం వరకు కోల్పోయినట్లు గుర్తించారు. చదరపు కిలోమీటరుకి 22 చెట్లు అదృశ్యమయ్యాయి. 'బ్రతికినన్ని నాళ్లు ఫలములిచ్చుటెగాదు/ చచ్చి కూడ చీల్చి ఇచ్చు తనువు/ త్యాగభావమునకు తరువులే గురువులు' అంటారు జంధ్యాల పాపయ్యశాస్త్రి. చెట్టు, పుట్ట, నది, మబ్బు, వర్షం, ఆకాశం ఇలా ప్రపంచమంతా ప్రకృతి పలవరింతే. మానవాళికి ఎంతో మేలు చేస్తున్న ప్రకృతిపై పగబట్టినట్లు చెరబడుతున్నాడు మనిషి. చెట్లను ధ్వంసం చేస్తున్నాడు. నదులను కలుషితం చేస్తున్నాడు. 'నేడు ప్రపంచ సమస్య టెర్రరిజం కాదుకాలుష్యం' అంటారు దాశరథి రంగాచార్య. వందేళ్ల క్రితం భారత భూభాగంలో 40శాతంగా వున్న అడవులు– క్రమేణా అంతరించి పోతున్నాయన్నది వాస్తవం. అభివృద్ధి పేరుతో అడవులు కనుమరుగవు తున్నాయన్నది చేదు నిజం. ప్రాణాధారమైన చెట్లను సంరక్షిస్తూ, నరికివేతకు గురవుతున్న వృక్షాలను కాపాడుకోవాలి. కలుషితమైపోతున్న ప్రాణవాయువును స్వచ్ఛమైనదిగా మార్చుకోవాలంటే ఇంటింటా చెట్లను నాటాలి. అడవులను సంరక్షించాలి. వృక్షం గమయ అంటూ నినదించాలి.

## సుందరయ్య స్ఫూర్తితో నూతన రాజకీయ

# సంస్కృతి - కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య



దేశానికి, రాష్ట్రానికి నేడు సుందరయ్య స్ఫూర్తిదాయక విధానాల ఆవశ్యకత పెరిగింది. 1951 నాటికి తెలుగు ప్రజలు నాలుగైదు ముక్కలై ఉన్నారు. ఒక పెద్ద భాగం మద్రాసు ప్రావెన్సులో, మరో భాగం నైజాం తెలంగాణలో మరి కొన్ని చిన్న భాగాలుగా మహారాష్ట్ర, మైసూరు సంస్థానం, ఒరిస్సాలలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పడాలన్న నినాదం దేశమంతటా వేగంగా వ్యాపించింది. అది భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దారితీసింది. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందన్న ఫెడరల్ స్ఫూర్తికనుగుణంగా ఈ ఉద్యమాలు నడిచాయి. అప్పటికే రాష్ట్రంలో జమిందారీ వ్యతిరేక పోరాటాలు, వీర తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేశాయి. ఈ పోరాటాలన్నింటినీ సుందరయ్య అగ్రభాగాన ఉండి నడిపించారు. ఈ నేపథ్యంలో పుచ్చలపల్లి సుందరయ్య రాసిన "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" గ్రంథం తెలుగు ప్రజల హృదయ స్పందనగా మారింది. 1951 ప్రథమ పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుండి ఎక్కువ మంది ఎంపీలుగా ఎన్నికయ్యారు. సుందరయ్య ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికయ్యారు. 1955 ఎన్నికల్లో నాటి ఆంధ్ర (విభజనానంతరం నేటి ఆంధ్రప్రదేశ్) భాగంలో కమ్యూనిస్టు పార్టీ అధికారాన్ని అందుకోబోతున్నంత ఉధృతంగా క్యాంపెయిన్ సాగింది. నాటి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకించి భూస్వామ్య శక్తులు కమ్యూనిస్టులపై అనేక అభాండాలు, తప్పుడు ప్రచారాలు చేశారు. పెత్తందారీతనాన్ని, డబ్బుని ఉపయోగించి కమ్యూనిస్టుల్ని అధికారంలోకి రాకుండా నిరోధించగలిగారు. క్రమంగా ఆర్థిక, రాజకీయ రంగాలలో వచ్చిన అనేక మార్పులు కమ్యూనిస్టు పార్టీని బలహీనపరుస్తూ వచ్చాయి. నూతన పరిస్థితులకు అనుగుణంగా పార్టీ వ్యూహం, ఎత్తుగడలను నిర్ణయించుకోవడంలో పార్టీలో వచ్చిన అంతర్గత విభేదాలు చీలికలకు దారితీశాయి. ఎడాపెడా చీలికల అనంతరం 1969 నాటికి సిపిఐ(యం) బలహీనమైన స్థానంలోకి వెళ్ళిపోయింది. బడా పెట్టుబడిదారుల నాయకత్వంలోని బూర్జువా, భూస్వామ్య శక్తులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలపై పట్టు సాధించాయి. 1973–75 మధ్య బెంగాల్‌లో అర్ధ ఫాసిస్టు నిర్బంధకాండలో వేయి మందికిపైగా నేలకొరిగారు. 1975–77 ఎమర్జెన్సీ, తదనంతర పరిణామాలు సిపిఐ(యం) తీసుకున్న రాజకీయ విధానానికి విజయంగా భావించవచ్చు. అప్పటి వరకు కొన్ని రాష్ట్రాలకే పరిమితమైన సిపిఐ(యం) దేశవ్యాపిత పార్టీగా విస్తరించింది. సిపిఐ(యం) నాయ కత్వంలో కేరళ, బెంగాల్, త్రిపురలలో ఎన్నికల్లో సాధించిన విజయాలు జాతీయ స్థాయిలో వామపక్ష పార్టీల మధ్య ఐక్యతకు పునాది వేశాయి. ఈ విజయాల అనంతరం సిపిఐ కూడా వామపక్ష ప్రభుత్వాల్లో భాగస్వామ్యమైంది. ఈ కాలమంతటా సుందరయ్య సిపిఐ(యం) పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.సుందరయ్య 1978 తరువాత రాష్ట్రానికి తిరిగి వచ్చి 1981లో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను చేపట్టారు. రాష్ట్రంలో పార్టీ విస్తరణకు ప్రణాళికాబద్ధమైన కృషిని సాగించారు. 1978 నాటికి మన రాష్ట్రంలో చాలా జిల్లాల్లో పార్టీ లేదు. ఉన్న జిల్లాల్లో కూడా కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. ఈ స్థితిలో విద్యార్థి, కార్మిక రంగాలపై కేంద్రీకరించి పురోగతి సాధించింది. 1979–81 మధ్య రాష్ట్ర వ్యాపితంగా పెద్ద ఎత్తున భూపోరాటాలు సాగాయి. గిట్టుబాటు ధరల కోసం రైతు ఉద్యమాలు నడిచాయి. వేతనాల పెంపుదల కోసం వ్యవసాయ కార్మిక సమ్మెలు నడిచాయి. కార్మికోద్యమాలను సంఘటితపర్చడానికి కీలక పరిశ్రమల్లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలపర్చడానికి సుందరయ్య చేసిన కృషి అపారమైనది. ఈ పోరాటాల ఫలితంగా 1983 నాటికి రాష్ట్రంలో ఒక బలమైన శక్తిగా కమ్యూనిస్టు పార్టీ ముందుకు రావడానికి అవసరమైన రాజకీయ నేపథ్యం ఏర్పడింది. ఈ సమయంలోనే ఎన్.టి.రామారావు రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉండే భూస్వామ్య శక్తులు, కొందరు ధనిక రైతులు తెలుగుదేశంలో చేరారు. ఫలితంగా కమ్యూనిస్టు పార్టీని వెనక్కి నెట్టి తెలుగుదేశం ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా అవతరించింది. నాడు సిపిఐ, సిపిఐ(యం) అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేసి 9 స్థానాల్లో విజయం సాధించారు. 1984లో కాంగ్రెస్ ప్రోద్బలంతో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని కూల్చారు. ప్రజలు దీన్ని సహించలేకపోయారు. దీనిని తమమీద దాడిగా భావించారు.

వెనువెంటనే రాష్ట్ర వ్యాపితంగా పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం రగిలింది. దీన్ని ముందుండి నడిపించినవారు సుందరయ్య. నాడు సుందరయ్య ఇచ్చిన పిలుపు ఎన్‌టిఆర్ సహా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులకు, తెలుగుదేశం అభిమానులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఫలితంగా ఇందిరా గాంధీ తలవంచి ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని పునరుద్ధరించాల్సి వచ్చింది. రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ ప్రజాస్వామిక చరిత్రలో ఇదొక అపూర్వ ఘట్టం.నూతన ఆర్థిక విధానాల పేరుతో 1991లో ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ షరతులను దేశంపై రుద్ది అమలు చేయడం మొదలు పెట్టాక కొత్త పరిణామాలు ప్రారంభమయ్యాయి. రాజకీయ రంగం మీద వాటి ప్రభావం తీవ్రంగా పడింది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ తదితర బూర్జువా పార్టీలలో వ్యాపారాల్లో, వ్యవసాయంలో సంపాదించుకున్న బడా వ్యాపారవేత్తలు, భూస్వాములు రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. బడా పెట్టుబడిదారులెవరూ ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు. స్వాతంత్ర్యోద్యమ ప్రభావం కొంత కాలం పాటు కొనసాగింది. బయట సంపాదించుకున్న డబ్బుని ఎన్నికల్లో ఖర్చు పెట్టి, గెలిచి తమ అధికారాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడేందుకు సాధనంగా వాడుకునేవారు. స్థానికంగా ప్రజల మీద తమ పట్టు నిలబెట్టుకునేందుకు అధికారాన్ని ఉపయోగించారు. కానీ 21వ శతాబ్దం ప్రారంభం నుండి రాజకీయ రంగం రూపురేఖలు మారాయి. డబ్బున్నవాళ్ళు రాజకీయాల్లోకి రావడంగాకుండా డబ్బు సంపాదించడానికే రాజకీయాల్లోకి రావడం మొదలైంది. బడా కార్పొరేట్లు ప్రత్యక్షంగా దిగారు. రాజకీయం వ్యాపార రంగంగా మారింది. ఓటును ఒక సరుకుగా మార్చేశారు. మీడియాను నియంత్రణలోకి తెచ్చుకున్నారు. సోషల్ మీడియాను దానికి సాధనంగా వాడుకుంటున్నారు. స్వేచ్ఛగా ఓటేసే హక్కును ప్రజలు కోల్పోతున్న పరిస్థితి. ఓటర్లకు పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేసే విధానం మొదట దక్షిణాది రాష్ట్రాల్లో మొదలై క్రమంగా దేశమంతటా విస్తరించింది. కేరళ, బెంగాల్, త్రిపుర లాంటి వామపక్షాలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో డబ్బు పంపిణీ దాదాపు లేదనే చెప్పవచ్చు. కానీ ఇటీవల కాలంలో ఆ రాష్ట్రాలకూ ఈ జబ్బు విస్తరించింది. డబ్బు అనేక రూపాల్లో రాజకీయాలను ప్రభావితం చేస్తున్నది. ఓటు వేస్తారా లేదా అనే దాంతో నిమిత్తం లేకుండా ప్రతి ఇంటికి ఓటుకు ఇంత అని స్లిప్పుతో పాటు కవర్‌లో పెట్టి పంపిణీ చేస్తున్నారు. తమకు డబ్బు అందకుంటే ఆందోళన చేసే స్థాయికి ప్రజలు కూడా వెళ్ళారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ చేయడమే గాకుండా దానికి ముందు సేవా, సహాయ కార్యక్రమాల పేరుతో ధనవంతులు ప్రజలపై పెట్టుబడులు పెడుతున్నారు. ఒక నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థి అప్పటి వరకు పరిచయం లేకున్నా డబ్బు సంచులతో దిగి అనుచరులను, వందిమాగధులను సంపాదించుకుంటున్నారు. రాజకీయ రంగ ప్రవేశం చేయక ముందే వారి పేరు, కొత్తగా ఉత్పత్తి చేసిన ప్రతిష్ట ప్రజలకు చేరిపోతున్నది. 2014లో మోడీ పర్సనాలిటీ బిల్డింగ్ (వ్యక్తిత్వ నిర్మాణం) దానికి పెద్ద ఉదాహరణ. ఆ ప్రాంతంతో సంబంధం లేనివాళ్ళూ దిగుమతి అవుతున్నారు. ఒక పార్టీ టికెట్టు కోసం దరఖాస్తు చేసుకొన్నా టికెట్టు రాకుంటే మరొక పార్టీకి వెంటనే జంప్ అయి పోతున్నారు. కమ్యూనిస్టు పార్టీలు మినహా ఏ పార్టీ పేరుమీదనైనా వారు పోటీ చేస్తున్నారు. కొత్తగా వచ్చిన ట్రెండ్ పార్టీలే ఆయా అభ్యర్థులను మార్చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున పోటీ చేసిన వారిలో కొంత మంది సీటు ఏ పార్టీకి కేటాయిస్తే ఆ పార్టీ తరపునే అభ్యర్థి పోటీ చేయడం. అనపర్తి, ఉండి లాంటి నియోజకవర్గాలు దీనికి పెద్ద ఉదాహరణ. రాజకీయాల్లో ప్రవహిస్తున్న ఈ డబ్బు జనాన్ని దోచుకున్నదే. అవినీతి నేడు సహజ వనరులపై ఆధిపత్యం, ప్రభుత్వ సహకారంతో బ్లాక్ మనీ పోగేసుకోవడం అన్నీ కలిపి కుబేరుల చేతుల్లోకి సంపద పోయింది. అదే ఎన్నికల బాండ్ల పేరుతో చట్టబద్ధమైంది. అవినీతి సొమ్ముతో రాజకీయాలు నడుస్తున్నాయి. జనాన్ని కూడా అవినీతి కూపంలోకి దించి తమకు అడ్డు లేకుండా చేసుకుంటున్నారు.

ఈ ఎన్నికల్లో వ్యక్తమైన మరో ధోరణి సోషల్ ఇంజనీరింగ్. ఇది కొత్తది కాకపోయినా బిజెపి ఈ ఎన్నికల్లో దాన్ని పతాక స్థాయికి చేర్చింది. కులాలు, ఉప కులాలు, తెగలు, ఉప తెగల మధ్య పోటీ పెరిగింది. అస్థిత్వ రాజకీయాల ప్రత్యక్ష ఫలితమిది. కులాలవారీ అడ్డంగా, నిలువునా చీలికలు, పోటీలు చివరకు శ్రామిక ప్రజల మధ్య అనైక్యతకు, ఘర్షణలకు దారితీస్తున్నది. ప్రజల మధ్య చీలికలను పెట్టుబడిదారీ వ్యవస్థను శాశ్వతం చేసుకోవడానికి సాధనంగా వాడుకుంటున్నారు. ఆ యా కులాల, తెగల నాయకులకు కొన్ని పదవులు మరికొంత డబ్బు ఇచ్చి దగ్గర (ఇంక్లూజివ్) చేసుకుంటున్నారు. తమకు నమ్మకమైన అనుచరులుగానూ, ఏజెంట్లుగానూ మార్చుకుంటున్నారు. ప్రజలకు, పెట్టుబడిదార్లకు మధ్య వీరే వారధులు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చాక దీనిని మరింత ఆధునీకరించి ప్రజలతో నిత్య సంబంధాల కోసం వలంటీర్ వ్యవస్థను ఏర్పర్చింది. ఒకరకంగా ఇది ప్రజలపై నిఘా (సర్వైలెన్స్) లాంటిదే. మోడీ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై నిఘా పెరిగింది. దానికి సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వంటి ఆధునిక సాధనాలు తోడ్పడుతున్నాయి. ప్రజాస్వామ్య హక్కులు కుంచించుకు పోతున్నాయి. ఈ పరిణామాలన్నీ ఏక వ్యక్తి నియంతృత్వానికి దారి తీసే ప్రమాదాన్ని తెచ్చి పెట్టాయి. కమ్యూనిస్టు పార్టీ ప్రజాస్వామిక విలువలకు, సాంప్రదాయాలకు వారసురాలు. నాడు సుందరయ్య 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' పిలుపు నేటికీ అనుసరణీయం. ఆ పుస్తకంలోని 5వ అధ్యాయం నూతన రాష్ట్రంలో నూతన ప్రజాస్వామిక వ్యవస్థ గురించి వర్ణించారు. ఇందులో ప్రజలే ప్రభువులు. ప్రజల చేతికి అధికారం రావాలంటే పంచాయతీ వ్యవస్థ బలపడాలని, 18 సంవత్సరాలు దాటిన వయోజను లంతా గ్రామ సభల్లో భాగస్వామిగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ నూతన ప్రజాస్వామిక వ్యవస్థ స్వరూప స్వభావాలను ఆయన వర్ణించారు. ఎన్నికల వ్యవస్థ ఎలా ఉండాలి, న్యాయ వ్యవస్థ ఎలా పని చేయాలి, మెరుగైన ఆధునిక విద్యా, వైద్య సదుపాయాలెలా ఉండాలో నిర్దిష్టంగా పేర్కొన్నారు. అందమైన, ఆరోగ్యవంతమైన గ్రామ సీమల నిర్మాణానికి ఆయన స్పష్టమైన ప్రణాళికను ప్రకటించారు. రైతులు, వ్యవసాయ, పారిశ్రామిక కార్మికులు, వృత్తిదారులు, మహిళలకు ఉండే ప్రజాస్వామిక హక్కులను నిర్దిష్టంగా పేర్కొన్నారు. ఆనాటికీ, నేటికీ పరిస్థితుల్లో చాలా మార్పులు న్నప్పటికీ సుందరయ్య కన్న కల ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ఒక కర్తవ్యంగా మన ముందున్నది. సుందరయ్య కల నిజమవ్వాలంటే బలమైన ప్రజాస్వామిక ఉద్యమాన్ని నిర్మించాలి. డబ్బు పాత్ర లేని ఎన్నికల వ్యవస్థ రావాలి. ప్రతి పార్టీకి ఎన్నికలకయ్యే ఖర్చును ప్రభుత్వాలే భరించాలి. దామాషా ప్రాతిపదికపై ప్రజా ప్రతినిధులు ఎన్నికవ్వాలి. ప్రజా ప్రతినిధులు దారి తప్పితే వారిని వెనక్కి పిలిపించే (రీకాల్) హక్కు ప్రజలకుండాలి. ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు జరపని పార్టీలపై చర్యలుండాలి. ప్రజలకు మత స్వేచ్ఛ ఉండాలి. మతాన్ని రాజకీయాలకు దుర్వినియోగం చేయడాన్ని నిషేధించాలి. రాజకీయాల్లో కార్పొరేట్ల ఆధిపత్యాన్ని సవాలు చేసే శ్రామిక వర్గం చొరవతో ముందుకొస్తేనే నూతన రాజకీయ సంస్కృతికి పునాది పడుతుంది. రాష్ట్రంలో యువతరం, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు మతోన్మాద రాజకీయాన్ని, కార్పొరేట్ ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి నూతన సంస్కృతిని ఒక ప్రత్యామ్నాయంగా ముందుకు తీసుకురావాలి. అదే మనం సుందరయ్యకు అర్పించే నివాళి.

# సోషల్ మీడియాలో విష ప్రచారానికి చెక్!

భారత రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రభావం అంతా ఇంతా కాదు. 2014 లోక్‌సభ ఎన్నికలు మొదలుకొని నేటివరకు సోషల్‌మీడియా హవానే నడుస్తున్నది. ఒక హొటల్‌లో చీపురుకట్టతో మోదీ ఊడుస్తున్నట్టు కన్పించిన ఫొటో సోషల్‌మీడియాలో ఓ సంచలనం. 'చాయ్‌వాలా ప్రధాని కావొద్దా?', 'ఏక్ బార్ మోదీ సర్కార్' అనే నినాదాలను జనంలోకి బలంగా తీసుకెళ్లింది సోషల్ మీడియానే. ఆ తర్వాత మోదీ తన ప్రతీ మూమెంట్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. తాజాగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూడా సోషల్ మీడియా అయిన '%శ%'లో తన ఖాతా తెరిచారు. అకౌంట్ తెరిచిన మొదటిరోజు 27 వేల మంది ఫాలోవర్స్ వచ్చారంటే సోషల్‌మీడియాపై ప్రజల్లో ఉన్న ఆసక్తి ఇట్టే అర్థమవుతుంది.ఇన్నాళ్లు లక్షలాది మంది సోషల్ మీడి యా ద్వారా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టా, యూట్యూబ్ ఇలాంటి వాటిని వినియోగించి కేసీఆర్ గురించి చాలా అంశాలు చెప్పారు, తెలుసుకున్నారు. నిందలేసిన వారు కొందరైతే ప్రశంసలు కురిపించిన వారు ఎందరో. అయితే కేసీఆర్ రోజువారీ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలు ఇకనుంచి సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలియబోతున్నాయి. ఆయనే నేరుగా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారం ఇవ్వబోతున్నారు.కేసీఆర్ గురించి, ఆయన ఆలోచనల గురించి గతంలో చిన్న సమాచారం సోషల్ మీడియాలో వస్తే గంటల్లో లక్షల వీక్షణలు వచ్చేవి. అది సెకెండ్ హ్యాండ్ సమాచారానికే. ఇప్పుడు నేరుగా ఆయనే తన అభిప్రాయాలను చెప్తున్నారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా అసలైన సమాచారం నెటిజన్లకు తెలియబోతున్నది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం మిస్ కమ్యూనికేషన్ కూడా కావచ్చని భావించారు కాబోలు ఇక నేరుగా రంగంలోకి దిగారు. గతంలో క్యాడర్ గురించి కేసీఆర్ ఏమనుకుంటున్నారో తెలిసేది కాదు. పైగా ఆయన ఎవ్వర్నీ కలువరనే ప్రచారం సైతం సోషల్ మీడియాలో బాగా వైరలైంది. మంత్రులు కూడా ఆయన అపాయింట్‌మెంట్ కోసం వెయింటింగ్‌లో ఉండే వారని సోషల్‌మీడియాలో వైరి పక్షాలు బాగా ప్రచారం చేశాయి. ఇకనుంచి ఇలాంటి సత్యాసత్య సమాచారాలకు తావు లేకుండా ఏది నిజమో అదే సమాచారం నెటిజన్లకు చేరబోతున్నదని భావించాలి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత కేసీఆర్ నిరుత్సాహ పడలేదు. సరికదా చాలా వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారని ప్రస్తుతం ఆయన చేస్తున్న పర్యటనలను చూస్తే అర్థమవుతుంది. గత పదేండ్లుగా మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలపై పడిన ప్రభావాల గురించి కేసీఆర్ చాలా లోతుగా ప్రజలకు



వివరిస్తున్నారు. అంతేకాదు, ఇటీవల ప్రధాన స్రవంతికి చెందిన ఓ టీవీ ఛానెల్‌లో కేసీఆర్ ముఖాముఖి తర్వాత ఆయన తెలంగాణ సమస్యల సాధన పట్ల ఎంత పట్టుదలతో ఉన్నారో కూడా ప్రజలకు మరోసారి అర్థమైంది.ఆ రోజు ఆ ఛానల్‌లో వచ్చిన వీక్షకుల సంఖ్య చరిత్ర సృష్టించింది. ఈ సమాచార విప్లవ విస్తృతి వెల్లువెత్తుతున్న సందర్భంలో ఆయన యాక్టీవ్ రోల్ ప్లే చేయాలనుకున్నారేమో. అందుకే పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోషల్ మీడియాలోకి కేసీఆర్ అరంగేట్రం ఒకేసారి జరిగాయి. ఆ నాడున్న మీడియా దాని ప్రభావం ఓ మోస్తరుగానే ఉండేది.

కానీ నిక్కచ్చిగా ఉండేది. నేడు పరిస్థితి మారి పోయింది. సమాచారాన్ని ఎవ్వరూ నియంత్రించలేరు, నిర్దేశించనూ లేరు. నిజా నిజాలు క్షణాల్లో ప్రజల్లోకి వెళ్తున్నాయి. అబద్ధాలు సైతం అంతే వేగంగా చక్కర్లు కొడుతున్నాయి.కప్పటి ప్రింట్ మీడియా, తదనంతరం వచ్చిన ఎలక్ట్రానిక్ మీడియాలను వెనక్కినెట్టి ఇప్పుడు న్యూ మీడియా రాజ్యమేలుతున్నది. ప్రధానంగా ఏ రాజకీయ పార్టీలు చూసినా తమకంటూ ఒక సోషల్ మీడియా వారియర్స్‌తో ఒక వింగ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నాయి. వారితో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రజల్లోకి తమ ప్రభుత్వ లేదా పార్టీ విధానాలను ఎంత మేర తీసుకువెళ్లాలో చెప్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయి. ప్రధానంగా ఎన్నికల సమయంలో వాళ్లతో ప్రత్యేకంగా సమావేశమవుతూ దిశానిర్దేశం చేస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే మాజీ మంత్రి కేటీఆర్ 'ఎక్స్' వేదికలో 4.5 మిలియన్ల ఫాలోవర్స్‌తో నిత్యం ట్వీట్లు చేస్తూ అగ్రస్థానంలో ఉండగా, అసదుద్దీన్ ఓవైసీ, హరీశ్‌రావు, కల్వకుంట్ల కవితలు రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరో స్థానంలో కొనసాగుతున్నారు. ఇలా రాజకీయ నాయకులందరూ సోషల్ మీడియాను కేంద్రంగా చేసుకొని ప్రత్యర్థులపై పంచులు, పదునైన మాటలతో అస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. తాము చెప్పాలనుకున్న విషయాలను బహిర్గతం చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ సోషల్ మీడియాను వేదికగా చేసుకోవడం పట్ల ఆయన అభిమానులు, ఫాలోవర్స్ సంబురంలో తేలియాడుతున్నారు. చేసింది చెప్పుకోకపోవడం, చేయాలనుకున్న దాన్ని వివరించకపో వడం తప్పు అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ నడిచే దారిలోనే తాను నడవాలని భావించిన కేసీఆర్ నిర్ణయం పట్ల ఇటు పార్టీలో, అటు ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నట్టు తెలుస్తున్నది. కోట్లాది మందిని ప్రభావితం చేసే కేసీఆర్ లాంటి రాజకీయ నాయకుడు సోషల్ మీడియాలో ఉంటే తనకు, రాష్ట్రానికి సంబంధించిన వాస్తవ సమాచారం ప్రజలకు చేరే అవకాశం ఉంటుంది. తనపై జరిగే అవాస్తవాల కట్టడికి కూడా ఇది మంచి మార్గమే. ఏదేమైనా సోషల్ మీడియాతో ఉంటే అనుక్షణం ప్రజలతో ఉన్నట్టేనని రాజకీయా నాయకులు భావిస్తున్నారడంలో అతిశయోక్తి లేదు.

## ఐదోవ దశలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న.. 227 మంది కోటీశ్వరులైన అభ్యర్థులు



లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో కోట్లాది ఆస్తులు ఉన్నట్లు ప్రకటించిన అభ్యర్థులు చాలా మంది ఉన్నారు.

లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో కోట్లాది ఆస్తులు ఉన్నట్లు ప్రకటించిన అభ్యర్థులు చాలా మంది ఉన్నారు. అలాంటి అభ్యర్థుల గురించి తెలుసుకుందాం.ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల సంఘం తెలిపింది. వీరిలో 227 మంది అభ్యర్థులు కోటీశ్వరులే. ఐదో దశలో పోటీ చేసే ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తులు రూ.3.56 కోట్లు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మొత్తం 10 మంది అభ్యర్థులు కోటీశ్వరులే. ఇది కాకుండా శివసేనకు చెందిన 6 మంది అభ్యర్థులు, ఆర్జేడీకి చెందిన నలుగురు అభ్యర్థులు కోటీశ్వరులు.

పీయూష్ గోయల్: కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ ఈసారి ముంబై నార్త్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనకు రూ.110 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి భూషణ్ పాటిల్‌తో పీయూష్ గోయల్ తలపడుతున్నారు.

అనురాగ్ శర్మ: ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ లోక్‌సభ స్థానం నుండి అనురాగ్ శర్మకు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. అతను శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన అఫిడవిట్ ప్రకారం మొత్తం ఆస్తులు రూ.212 కోట్లు. ఆయన చరాస్తుల విలువ రూ.95 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ.116 కోట్లకు పైగా ఉంది.

నీలేష్ భగవాన్ సాంబరే: మహారాష్ట్రలోని భివాండి లోక్‌సభ స్థానం నుంచి నీలేష్ భగవాన్ సాంబరే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సంభారే ఆస్తుల విలువ రూ.116 కోట్లు. ఇందులో రూ.32.7 కోట్ల విలువైన చరాస్తులు, సుమారు రూ.83.3 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.

సురేష్ గోపీనాథ్ మవాత్రే: ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం భివాండి లోక్‌సభ స్థానం నుంచి సురేష్ గోపీనాథ్ మవాత్రేకు టికెట్ ఇచ్చింది. ఆయనకు రూ.107 కోట్ల ఆస్తులున్నాయి. అయితే, మవాత్రేకు కూడా 75 కోట్ల రూపాయల అప్పులు ఉన్నట్లు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

కృష్ణ నంద్ త్రిపాఠి: చత్రా స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ కృష్ణ నంద్ త్రిపాఠీని బరిలోకి దింపింది. ఆయనకు 70 కోట్ల ఆస్తులు ఉన్నట్లు ప్రకటించారు.

%ూణ=% ప్రకారం, 40 మంది బిజెపి అభ్యర్థులలో కనీసం 36 మంది తమ ఆస్తుల విలువ కోట్లను ప్రకటించారు. 18 మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లో 15 మందికి కోటి రూపాయలకు పైగా ఆస్తులున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు మే 20 (సోమవారం) పోలింగ్ జరగనుంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

## వామ్మో..! చెప్పుల వ్యాపారులపై ఐటీశాఖ దాడులు.. మంచం, కుర్చీ, బల్ల.. ఎక్కడ చూసినా రూ.500 నోట్ల కట్టలే..100కోట్లకు పైగానే..



దాదాపు 5 గంటల పాటు సాగిన ఈ సోదాల్లో ఆదాయపు పన్ను శాఖ బృందం షోరూమ్‌లోని ప్రతి మూలను సోదా చేసింది. దీంతో పాటు చెప్పుల వ్యాపారికి చెందిన పలు ప్రాంతాల్లో ఐటీ బృందం తనిఖీలు చేసింది. ఇంత భారీ పన్ను ఎగవేత అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. చెప్పుల వ్యాపారులపై జరిగిన ఈ దాడి నగరంలో కలకలం సృష్టించింది.ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఆదాయపు పన్ను శాఖ భారీ చర్యలు చేపట్టింది. ఆగ్రా నగరంలోని ముగ్గురు చెప్పుల వ్యాపారుల స్థలాలు, సంస్థలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఐటీ శాఖ సోదాల్లో లెక్కకు మిక్కిలి ఆస్తులు లభ్యమయ్యాయి. ఇప్పటి వరకు రూ.40 కోట్ల నగదు దొరికిందని, మిగిలిన నగదును లెక్కిస్తున్నామని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. దాడి సమయంలో షూ వ్యాపారి ఇంట్లో నోట్ల కుప్పలు గుర్తించినట్టుగా తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆదాయపు పన్ను శాఖ దాడులు అర్థరాత్రి వరకు కొనసాగాయి. పూర్తి వివరాల్లోకి వెళితే%ఆగ్రాలోని ఎంజీరోడ్‌కు చెందిన బీకే షూష్, ధక్రాన్‌కు చెందిన మన్ను ఫుట్‌వేర్, ఆసుఫోటిడా మండికి చెందిన హర్మిలాప్ ట్రేడర్స్‌పై ఆదాయపు పన్నుశాఖ శనివారం దాడులు జరిపింది. ఐటీ సోదాల్లో నగదుతో పాటు ల్యాప్‌టాప్, మొబైల్, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. భూమి, బంగారంపై పెట్టుబడులకు సంబంధించిన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అల్మారాలు, షూ బాక్స్‌లు, మంచాల్లో కరెన్సీ నోట్ల కట్టలు కనిపించాయి. రాత్రి 2 గంటల సమయంలో నోట్లు లెక్కించే యంత్రాలు వేడెక్కడంతో ఇతర యంత్రాలను రప్పించారు. 100 కోట్లకు పైగా అప్రకటిత ఆదాయాన్ని సరెండర్ చేసే అవకాశం ఉందని ఆదాయపు పన్ను శాఖ అధికారులు వెల్లడించారు.చెప్పుల వ్యాపారులు ఆదాయపు పన్ను ఎగవేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందింది. పక్కా సమాచారం మేరకు అధికారులు దాడులకు దిగారు. స్వాధీనం చేసుకున్న నగదు ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. బెడ్ మొత్తం రూ.500 నోట్ల వేల కట్టలతో నిండిపోవడం ఫోటోలో కనిపిస్తోంది.

# ఐదో దశ పోలింగ్.. 49 స్థానాల్లో ఎన్నికలు.. బరిలో రాహుల్, రాజ్‌నాథ్, స్మృతిఇరానీ

లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఐదో దశ పోలింగ్‌లో హేమాహేమీలు బరిలో ఉన్నారు. రాహుల్‌గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, పియూష్ గోయల్, ఒమర్ అబ్దుల్లా లాంటి నేతలు ఎన్నికల బరిలో ఉన్నారు.

%ూశీని ఝుఎష్ఞు జుశ్రీవష్లిఅశీఅ%: ఐదో దశ పోలింగ్.. 49 స్థానాల్లో ఎన్నికలు.. బరిలో రాహుల్, రాజ్‌నాథ్, స్మృతిఇరానీ

లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఐదో దశ పోలింగ్‌లో హేమాహేమీలు బరిలో ఉన్నారు. రాహుల్‌గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, పియూష్ గోయల్, ఒమర్ అబ్దుల్లా లాంటి నేతలు ఎన్నికల బరిలో ఉన్నారు.

లోక్‌సభ ఐదో దశ ఎన్నికల పోలింగ్‌కు ఈసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 లోక్‌సభ సీట్లకు పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ లోని రాయ్‌బరేలి నుంచి బరిలో ఉన్నారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి పోటీ చేస్తున్నారు. ముంబై నార్త్ సీటు నుంచి కేంద్రమంత్రులు పీయూష్ గోయెల్, అమేథీ నుంచి స్మృతి ఇరానీ పోటీ చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా స్థానం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అక్కడ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫెరెన్స్ అగ్రనేత ఒమర్ అబ్దుల్లా సహా మొత్తం 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక మిగిలిన వారిలో సజ్జాద్ గని లోన్, సాధ్వి నిరంజన్ జ్యోతి, లల్లూ సింగ్, కరణ్ భూషణ్ సింగ్, కీర్తి వర్ధన్ సింగ్ తదితరులు ఉన్నారు.ఐదో విడతలో ఉత్తరప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, బెంగాల్ లో 7 స్థానాలు, బీహార్‌లో 5, ఒడిశాలో 5, జారండ్‌లో 3, జమ్ముకశ్మీర్, లడఖ్ లలో ఒక్కో స్థానంలో పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ పూర్తయ్యింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లో బీజేపీ , ఇండియా కూటమి మధ్య పలు స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంది. 2024 పార్లమెంట్ ఎన్నికలను కేంద్రం ఎన్నికల సంఘం మొత్తం ఏడు



దశల్లో నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే మొత్తం నాలుగు దశల పోలింగ్ పూర్తయ్యింది. ఐదో దశలో మొత్తం 659 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు సమస్యాత్మక ప్రాంతాల్లో ఈసీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. అదనపు బలగాలను పోలింగ్ కేంద్రాల దగ్గరకు తరలించారు. పోలింగ్ సందర్భంగా బెంగాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అక్కడ ఏడు లోక్‌సభ స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. వాటిలోని 57% పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవని గుర్తించారు. ఘర్షణలను నివారించేందుకు ఈసీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది. మరోవైపు ఒడిశాలో 35 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరుగుతుంది.

# పోలింగ్ శాతానికి ప్రభుత్వ వ్యతిరేకతకు సంబంధం ఉందా? గతానుభవాలు ఏం చెబుతున్నాయి?



పోలింగ్ శాతానికి ప్రభుత్వ వ్యతిరేకతకు సంబంధం ఉందా? గతానుభవాలు ఏం చెబుతున్నాయి?

దేశంలో మండిపోతున్న ఎండవేడిని మించి వాడివేడిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సంరంభంలో అందరి దృష్టి పోలింగ్ శాతంపైనే ఉంది. పోలింగ్ శాతానికి, ఫలితాలకు లంకె పెడుతూ విశ్లేషణలు సాగుతున్నాయి. పోలింగ్ శాతం పెరిగితే ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతమని కొందరు చెబుతుంటారు. దేశంలో మండిపోతున్న ఎండవేడిని మించి వాడివేడిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సంరంభంలో అందరి దృష్టి పోలింగ్ శాతంపైనే ఉంది. పోలింగ్ శాతానికి, ఫలితాలకు లంకె పెడుతూ విశ్లేషణలు సాగుతున్నాయి. పోలింగ్ శాతం పెరిగితే ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతమని కొందరు చెబుతుంటారు. కొందరేమో ఓటర్లు ప్రదర్శించే నిరాసక్తత కూడా ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని సూత్రీకరిస్తుంటారు. ఈ విశ్లేషణలకు తగ్గట్టే కొన్ని ఫలితాలు కూడా ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి. దంతా ఇప్పుడు ఎందుకంటే.. దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పర్వంలో ఇప్పటి వరకు జరిగిన 4 దశల్లో నమోదైన పోలింగ్ శాతం గతం కంటే తక్కువగా ఉండడం, పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు ఎన్నికల ప్రక్రియపై మరీ నిరాసక్తత ప్రదర్శించడం సరికొత్త చర్చకు కారణమయ్యాయి. తొలి 4 విడతల్లో 66.95 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2019తో పోల్చితే స్వల్పంగా తక్కువ. గత లోక్‌సభ ఎన్నికల్లో 69 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 543 నియోజకవర్గాల్లో దాదాపు 70 శాతం నియోజకవర్గాల్లో పోలింగ్ పూర్తయింది. మిగతా 3 విడతల్లో ఇంకో 163 నియోజకవర్గాలు మాత్రమే మిగిలున్నాయి. తక్కువ పోలింగ్ శాతం నమోదవుతున్న రాష్ట్రాల్లో బిహార్, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఉన్నాయి. అందుకే కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ శాతం పెంచేందుకు పెద్ద ఎత్తున క్యాంపెయిన్ ప్రారంభించింది. ఇకపై జరగబోయే మిగతా 3 విడతల్లోనైనా భారీగా పోలింగ్ శాతం నమోదయ్యేలా చూడాలని ప్రయత్నాలు చేస్తోంది. మరో వైపు పశ్చిమ బెంగాల్, అస్సాం, చత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో భారీగా పోలింగ్ శాతం నమోదవుతోంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే సంతృప్తికరమైన పోలింగ్ శాతం నమోదు కాలేదు. 1951-52 నాటికి దేశంలో ఉన్న మొత్తం 17,32,13,635 మంది ఓటర్లలో 8,86,12,171 మంది మాత్రమే పార్లమెంటుకు జరిగిన మొదటి ఎన్నికలలో ఓటు వేశారు. అంటే 51.15 శాతం మంది ఓట్లు వేశారు. దేశ మొదటి ప్రధాన ఎన్నికల కమీషనర్ సుకుమార్ సేన్ ఈ పోలింగ్ శాతంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాజంలో దాదాపు సగం మంది ఓటింగ్‌కు దూరంగా ఉంటే, అది అసలు సిసలు ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించదని పలువురు ప్రజాస్వామిక వాదులు అభిప్రాయపడుతున్నారు.తొలినాళ్లలో దేశంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండడం, అప్పటి వరకు ఎన్నికలు అంటే ఎవరికీ తెలిసి ఉండకపోవడం వల్ల తొలి ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని భావించినప్పటికీ.. ఆ తర్వాత కూడా పెద్దగా పురోగతి కనిపించలేదు. అక్షరాస్యత పెరుగుతున్నా సరే, పోలింగ్ శాతంలో పెరుగుదల లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి, ఆందోళనకు గురిచేస్తున్న అంశంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం సగటును లెక్కిస్తే 59.1గా తేలింది.1980ల నుంచి ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతం సగటు 61.8 శాతం. దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (%ఱ%) విప్లవం మొదలైన తొలినాళ్లలో జరిగిన 1999 ఎన్నికల్లోనూ 59.99 శాతం పోలింగ్ నమోదవగా, 2004లో 58.07 శాతం, 2009లో 58.21 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అక్షరాస్యతలో వృద్ధి, ఎలక్ట్రానిక్ మీడియా వచ్చినప్పటికీ 60 శాతం మార్కును అధిగమించకపోవడం గమనార్హం.కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలను పరిశీలిస్తే.. 20వ శతాబ్దంలో జరిగిన 13 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 5 పర్యాయాలు మాత్రమే పోలింగ్ 60 శాతాన్ని మించి నమోదైంది. 1967లో 61.04 శాతం, 1977లో 60.49 శాతం, 1984-85లో 64.01 శాతం, 1989లో 61.95%, 1998లో 61.97% (ఎలక్టోరల్ స్టాటిస్టిక్స్ పాకెట్ బుక్, 2021 ప్రకారం) నమోదైంది. ఆ తర్వాత జరిగిన 1999, 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ 60 శాతం కంటే తక్కువగానే నమోదైంది.21వ శతాబ్దం ప్రారంభంలో దేశంలోని ఎన్నికల ప్రక్రియలో అనేక సంస్కరణలు వచ్చాయి. 1980ల చివరి నాటికి ఎన్నికల పరిశీలకులు చట్టపరమైన హోదాను పొందారు. బూత్ క్యాప్చరింగ్ వంటి ఘటనలు జరిగినప్పుడు ఎన్నికలను వాయిదా వేసే అధికారం కేంద్ర ఎన్నికల సంఘానికి వచ్చింది. ఎన్నికల చట్టాలతో పాటు అనుబంధ చట్టాల్లోనూ సవరణలు జరిగాయి. రాజకీయ పార్టీలు స్వీకరించే విరాళాల వివరాలను ప్రకటించడం తప్పనిసరిగా మారింది.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు దూరదర్శన్ (%ణణ%), ఆలిండియా రేడియో (%ూ×=%) ప్రభుత్వ ప్రసార మాధ్యమాల్లో అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు సమాన సమయాన్ని కేటాయించడం, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఓటర్ల జాబితాను ఉచితంగా పంపిణీ చేయడం కోసం చట్టపరమైన ఏర్పాట్లు జరిగాయి. 2004లో జరిగిన 14వ లోక్‌సభ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జువీ%లు) అమల్లోకి వచ్చాయి.గత కొన్ని సంవత్సరాలుగా ఓటింగ్ సమయంలో కనీస సదుపాయాల కల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం (%జుజ×%) అనేక చర్యలు చేపట్టింది. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో కనీస వసతులు, అన్ని పోలింగ్ బూత్‌లు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా తప్పనిసరి చేయడం, వికలాంగులకు పికప్ అండ్ డ్రాప్ సదుపాయం, 85 ఏళ్లు పైబడిన వయో వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే ఓటింగ్ అవకాశం కల్పించడం వంటి మరికొన్ని సంస్కరణలు ఈ మధ్యకాలంలో అమల్లోకి వచ్చాయి. మొత్తంగా గత లోక్‌సభ ఎన్నికల్లో (2019) పోలింగ్ శాతం అత్యధికంగా 67.40 శాతంకు చేరుకుంది.

ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతం దేశంలో నమోదైన సగటు పోలింగ్ శాతం కంటే ఎక్కువే. కాకపోతే గత సార్వత్రిక ఎన్నికలతో పోల్చితే స్వల్పంగా తక్కువ. ఇంకో 3 విడతల పోలింగ్ ముగిసేసరికి ఇది మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. ఈ కొద్ది తేడాను ఎన్నికల ఫలితాలతో ముడిపెట్టి చూడలేమని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అత్యధిక పోలింగ్ శాతం నమోదైనప్పుడే కాదు, అత్యల్ప పోలింగ్ శాతం నమోదైన సందర్భాల్లో కూడా ప్రభుత్వాలు మారిన ఉదంతాలున్నాయి. 1999తో పోల్చితే అటూ ఇటూగా 2 శాతం పోలింగ్ తక్కువే నమోదైనప్పటికీ.. 2004లో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (%ఖూA%) అధికారంలోకి వచ్చింది. 2009లో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగినా సరే యూపీఏ ప్రభుత్వమే మరోసారి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. 2014లో ప్రభుత్వం మారి బీజేపీ సారథ్యంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూA%) అధికారంలోకి రాగా.. 2019లో మరిన్ని ఎక్కువ సీట్లు సాధించి వరుసగా రెండోసారి అధికారాన్ని సాధించింది. బీజేపీ సొంతంగా 303 సీట్లు సాధించి రికార్డు సృష్టించింది. ఈ పరిస్థితుల్లో పోలింగ్ శాతంలో హెచ్చుతగ్గులు మాత్రమే ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనంగా విశ్లేషించలేమని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలు ఇంకా చాలానే ఉన్నాయని అర్థమవుతోంది.ఇకపోతే పోలింగ్ శాతం తగ్గడానికి అధిక ఉష్ణోగ్రతలు, హీట్ వేవ్ వంటి వాతావరణ పరిస్థితులు కూడా కారణమని చెప్పుకోవచ్చు. కొన్ని ప్రాంతాల్లో పంట కాలం ఆలస్యమవడం, రైతులు, రైతు కూలీలు పొలం పనులు వదిలి పోలింగ్‌కు రాలేకపోవడం వంటివి కారణమవుతున్నాయి. బిహార్ వంటి రాష్ట్రాల్లో వలసల ప్రభావం కూడా పోలింగ్ శాతాన్ని ప్రభావితం చేస్తోంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికుల నుంచి మొదలుపెట్టి అనేక రకాల కార్మిక ఉద్యోగాల కోసం బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి వలస వెళ్తున్నారు. కేవలం తమ ఓటు కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టి స్వస్థలాలకు చేరుకునే పరిస్థితి వారికి ఉండదు. ఇలాంటివి కూడా పోలింగ్ శాతం తగ్గడానికి కారణమవుతున్నాయి. పట్టణ ప్రాంత వాసులు వారాంతాల్లో పర్యాటక, తీర్థ యాత్రలకు వెళ్తుంటారు. ఒకవేళ ఆ తేదీల్లోనే పోలింగ్ ఉంటే, వారంతా కూడా పోలింగ్‌కు దూరమవుతున్నారు.ఈ పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వ వ్యతిరేకత మాత్రమే పోలింగ్ శాతంలో హెచ్చుతగ్గులకు కారణమని చెప్పలేమని ఎన్నికల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా నమోదైన పోలింగ్ శాతం ఆధారంగా ఎన్నికల ఫలితాలను ఊహించుకోవడం లేదా అంచనా వేసుకోవడం సరికాదు. దీన్ని ఆధారంగా చేసుకుని భారీ మొత్తంలో బెట్టింగులకు పాల్పడేవారు ఎదురుదెబ్బలు తినడం ఖాయంగా కనిపిస్తోంది.

# అబ్బ ఏం అదృష్టం.. రాత్రికి రాత్రే రూ.1000 కోట్లకు అధిపతైన రైతు.. ఎలాగంటే!

లక్నో, మే 19: అప్పుడప్పుడు కొన్ని విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటూ ఉంటాయి. కటిక పేదవాడు రాత్రికి రాత్రే కోటీశ్వరులు అవడం.. కోటీశ్వరులు దివాలా తీయడం వంటి సంఘటనలు అడపాదడపా వార్తల్లో వింటూనే ఉంటాం. తాజాగా అలాంటి సంఘటన మరొకటి చోటు చేసుకుంది. కూలి పనులు చేసుకుంటూ పొట్టపోసుకునే సన్నకారు రైతును అదృష్టం వరించి ఓవర్‌నైట్ కోటీశ్వరుడై పోయాడు. అతని బ్యాంకు ఖాతాలో దాదాపు రూ.10 వేల కోట్ల జమయ్యాయి. ఈ విషయం తెలియక సాధారణంగా తన బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేసుకున్న సదరు రైతు.. అన్ని వేల కోట్ల రూపాయలు ఉన్నాయని తెలుసుకుని దాదాపు పిచ్చివాడై పోయాడు. ఈ విచిత్ర సంఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకుంది.ఉత్తరప్రదేశ్‌లోని వదోహి జిల్లా నివాసి భాను ప్రసాద్, అతని కుటుంబం వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. గత వారం అతను తన బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసుకుని.. ఒక్కసారిగా గుడ్ల తేలేశాడు. తన కళ్లను తాను నమ్మలేక రెండు సార్లు చెక్ చేసుకున్నాడు. కానీ తాను చూసేది వాస్తవం అని గ్రహించడానికి ఎంతో సమయం



పట్టలేదు. తన బ్యాంకు ఖాతాలో ఏకంగా రూ. 99, 99,94,95,999 దాదాపు (రూ. వెయ్యి కోట్లు) జమ అయినట్లు గుర్తించాడు. ఇంత పెద్ద మొత్తం తన బ్యాంకు ఖాతాకు ఎలా వచ్చిందో తెలియక ఆందోళన చెందిన భాను ప్రసాద్.. వెంటనే బ్యాంకుకు వెళ్లి అధికారులను సంప్రదించాడు.బ్యాంకు అధికారులు కూడా ఓ సామాన్య రైతు ఖాతాకు రూ.9,990 కోట్లు ఎలా వచ్చాయో తెలియక కంగారు పడ్డారు. విచారణలో సాంకేతిక సమస్య కారణంగా రైతు ఖాతాలోకి ఇంత డబ్బు చేరినట్లు తేలింది. నిజానికి, భాను ప్రకాష్ ఖాతా కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ ఖాతా అని, సాంకేతిక సమస్య కారణంగా అతని ఖాతాలోకి భారీగా డబ్బు జమ అయినట్లు అధికారులు తెలిపారు. అనంతరం తప్పును సరిచేసి అతని ఖాతాలోని డబ్బు మొత్తం వెనక్కి తీసుకున్నారు. దీంతో రాత్రికి రాత్రే 10 వేల కోట్ల రూపాయలకు యజమానిగా మారిన భాను ప్రసాద్ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేకపోయాడు. సమస్యను పరిష్కరించేంత వరకూ బ్యాంకు ఖాతాను బ్యాంకు అధికారులు అతని ఖాతాను తాత్కాలికంగా స్తంభింపజేశారు.